




# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

శనివారం 19, ఆగస్టు 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ






# ఖమ్మం సభకు అమిత్ షా

## కమ్యూనిస్ట్ కుటుంబంలో పుట్టిన అజయ్ ఇంతెలా సంపాదించాడు?

- సొంత పార్టీలోనూ ఆయన వేధింపులు ఎక్కువయ్యాయని మొత్తుకుంటున్నారు..
- దళితబంధు బీఆర్ఎస్ బంధుగా మారింది..
- ఎమ్మెల్యేలకు కమీషన్లు
- కేసీఆర్ కుటుంబం పుట్టింది తెలంగాణ సమాజం కోసం కాదు
- ఖమ్మం పర్యటనలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

2 లో



# చిరస్మరణీయుడు శేషుకుమార్..

- విద్యాసంస్థల అభివృద్ధికి పరితపించిన ధీశాలి
- ట్రస్మా ఆధ్వర్యంలో ఘనంగా శేషుకుమార్ ప్రథమ వర్ధంతి
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన ప్రయివేటు పాఠశాలల బాధ్యులు
- శేషుకుమార్‌కు ఘన నివాళులు
- శేషుకుమార్ జీవితచరిత్ర రాసిన కెరటం న్యూస్ పత్రికను అభినందించిన ప్రముఖులు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

పుట్టిన ప్రతీ వారికీ మరణం తప్పదు.. కానీ మరణించినా కొంత మంది అమరులుగా నిలిచిపోతారు. సమాజానికి తమ విలువలు అద్ది, కాన రాని లోకాలకు పయనం అవుతారు.. అలాంటి వ్యక్తులు భౌతికంగా లేక పోయినా సమాజంలో దృష్టిలో వారు ఎన్నటికీ మిగతా 2లో..

# పాలేరు ఎమ్మెల్యే మరో భారీ విరాళం

పీఏసీఎస్ వారు ఏర్పాటు చేసిన ఎరువుల మందుల దుకణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందాళకు గ్రామంలో ప్రజలు అపూర్వమైన స్వాగతం పలికి ఎమ్మెల్యే పట్ల తమ కృతజ్ఞత చాటుకున్నారు. వివరాలను పరిశీలిస్తే.. మిగతా 2లో..

- జక్కేపల్లిలో ఆలయాల నిర్మాణానికి రూ.8లక్షల విరాళం
- ఎమ్మెల్యే కందాళకు అపూర్వ స్వాగతం పలికిన గ్రామస్తులు

వనం నాగయ్య, కెరటం న్యూస్

పాలేరు నియోజకవర్గంలో కోట్ల రూపాయలు దానం చేస్తూ, ఆపదలో ఉన్న ప్రతీ ఇంటికీ నేనున్నానని భరోసా ఇస్తున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తాజాగా మరో భారీ విరాళం అందజేశారు. జక్కేపల్లిలోని ఆంజనేయ స్వామి దేవాలయం, సాయి బాబ మందిరం, పిరమిడ్ ధ్యాన మందిరానికి 8 లక్షల రూపాయలను విరాళంగా అందించిన ఎమ్మెల్యే కందాళ తన దాతృత్వాన్ని మరోమారు చాటుకున్నారు. అదేవిధంగా జక్కేపల్లి గ్రామంలో రూ.38లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఆరోగ్య కేంద్రం,వెటర్నరీ హాస్పిటల్, సీసీ రోడ్లు,





# చిరస్మరణీయుడు శేషుకుమార్..






(మొదటిపేజీ తరువాయి..)

సజీవులుగా నిలిచిపోతారని అలాంటి మహనీయులలో ట్రస్మా రాష్ట్ర మాజీ నాయకులు సూరపనేని శేషుకుమార్ ఒకరని పలువురు ప్రముఖులు కొనియాడారు. ట్రస్మా రాష్ట్ర నాయకులు సూరపనేని శేషుకుమార్ ప్రథమ వర్ధంతి కార్యక్రమము స్థానిక హరిత గార్డెన్స్‌లో శుక్రవారం ట్రస్మా ఖమ్మం జిల్లా అధ్యక్షులు బొగ్గారపు రామచందరరావు అధ్యక్షతన జరిగినది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఫెమా కన్వీనర్ ముర్వా శ్రీనివాసరావు పాల్గొని శేషుకుమార్ ఒక వట వృక్షము లాంటివాడు అని అది కూలిపోవుట వలన మన మందరం నిరాశ్రయులైనమని వారిలేని లోటు వారి కుటుంబమునకు కాకుండా మొత్తం విద్యా వ్యవస్థకే పెద్దలోటని వారి సేవలను కొనియాడారు. అలాగే జిల్లా విద్యాశాఖ అధి కారి సోమశేఖర శర్మ మాట్లాడుతూ, ఎల్లపుడు విద్యాసంస్థల భాగుకై పరితపించిన ఏకైక వ్యక్తి శేషుకుమార్ అని, వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు.

విలువలు కలిగిన మనిషిగా సూరపనేని శేషుకుమార్. ప్రయివేటు పాఠశాలలకు పెద్ద దిక్కుగా ఉండి, రాష్ట్ర వ్యాప్తంగా ట్రస్మాను స్థాపించి తెలంగాణ రికగ్నైడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ల సమస్యలను పరిష్కరించడంలో ఆయన నేర్పరితనం గురించి కొత్తగా చెప్పుకునేదేమీ లేదని ప్రముఖులు తమ సందేశాన్ని వినిపించారు. నిబద్ధత, పట్టుదల, క్రమశిక్షణ శేషుకుమార్ సొంతమనీ, ఆయన మరణించి నేటికి సరిగ్గా ఏడాది. అప్పుడే ఏడాది గడిచిందా అన్నట్టుగా ఉందని కీర్తించారు. శుక్రవారం ఖమ్మంలోని హరిత గార్డెన్‌లో శేషు కుమార్ ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని ట్రస్మా, కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకే కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రంలోని ప్రయివేటే పాఠశాలలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేస్తూ అనేకమంది శ్లాఘించారు. నూనూగు మీసాల వయసులో జర్నలిస్టుగా జీవితాన్ని ఆరంభించి తన కలంతో ఎందరో పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చేసిన కలం యోధుడు కానిరాని లోకాలకు వెళ్లిపోయాడని గుర్తు చేశారు. లెక్కల మాస్టారుగా ఎందరో వేలాది మంది విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది, వివిధ దేశాల్లో ప్రముఖులుగా వెలుగొందేలా విద్యనందించిన విద్యావేత్త అందరినీ వదిలి వెళ్ల బాధాకరమని అవేదన వ్యక్తం చేశారు. అతన జీవితంలో చివరి చరమాంకంగా ప్రయివేటు పాఠశాలల గుండెచప్పుడుగా కొన్నేళ్లపాటు అలుపెరగని ప్రతినిధిగా పనిచేసిన సూరపనేని శేషుకుమార్ దివికేగారని స్మరించుకున్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా యావత్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే ప్రత్యేకత కలిగిన శేషుకుమార్‌ను గుండెపోటు రూపంలో మాయదారి మృత్యువు కాటేసిందని అవెదన వెలిబుచ్చారు.




## శేషుకుమార్ జీవిత చరిత్ర రాసిన కెరటం మీడియాకు ప్రశంసలు..

రాష్ట్రంలోని ప్రయివేటు పాఠశాలల భవిష్యత్తు కోసం సూరపనేని శేషుకుమార్ చేసిన విశేష కృషి ని, ఆయన జీవిత చరిత్ర ను నింగికెగిసిన నేలతార శీర్షికన కెరటం మీడియా ఆధ్వర్యంలో వనం నాగయ్య రాసిన ప్రత్యేక కథనాన్ని పలువురు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర జనరల్ సెక్రటరి ఎస్. మధు, కోశాధికారి ఐ.వి. రమణ రావు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ డి.వి. వీరారెడ్డి, ప్రబాకర్ రెడ్డి, శేషగిరి, కొల్లి సత్యనారాయణ, ఇస్మాయిల్ , ఎస్. భాస్కర్, జాఫర్ మతిన్, న్యూవిజన్ ప్రసాద్ రవి మారుతి ఇంకా రాష్ట్ర జిల్లా మరియు వివిద డివిజన్ నాయకులు, కెరటం మీడియా ప్రతినిధి వనం నాగయ్య, శేషుకుమార్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సభకు అమిత్ షా




ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఒక సామాన్య కమ్యూనిస్ట్ కుటుంబం నుంచి వచ్చారు కానీ వేల కోట్ల సంపాదన ఎలా సాధ్యమైందని కేంద్రమంత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఖమ్మం జిల్లాలో అక్రమాలను ప్రశ్నిస్తున్న వారిపై మంత్రి పువ్వాడ అజయ్ వేధింపులకు పాల్పడుతున్నారని కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా భాద్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి ఖమ్మం వచ్చిన ఆయన కార్యకర్తల సమావేశంలోనూ ,మీడియా సమావేశంలో మాట్లాడతూ కేసీఆర్ పాలనపై ధ్వజమెత్తారు. అనేక మంది ప్రాణత్యాగం తో ఏర్పడిన తెలంగాణ చివరకు ఒక కుటుంబానికి పరిమితమందని దుయ్యబట్టారు.రాష్ట్రాన్ని అప్పుడలా కుప్పగా మార్చారని, సంక్షేమ పాలనా అంటూ సంక్షోభం దిశగా పాలనా సాగుతుందని విమర్శలు గుప్పించారు. పోలీసు అధికారులు, వారి కనుసన్నల్లో పని చేసేలా కేసీఆర్ కుటుంబం చేసుకుందని కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణలో దళితబంధు పథకం బీఆర్ఎస్ బంధుగా మారిందని రాష్ట్ర బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి విమర్శించారు. దళితబంధులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కమిషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. మాఫియా మాదిరి బీఆర్ఎస్ నేతలు దోపిడీలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ కడతామని కేసీఆర్ కుటుంబసభ్యులు ఉత్తరకుమార ప్రగల్భాలు పలికారని, ఇప్పటి వరకు ఫ్యాక్టరీ ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. మీరు పుట్టింది తెలంగాణ సమాజం కోసం కాదని మీ కుటుంబం కోసం మాత్రమేనని మండిపడ్డారు. ఈ నెల 27న ఖమ్మంలో నిర్వహించే సభకు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వచ్చే అవకాశం ఉందని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటేనని అన్నారు. సమావేశంలో బీజేపీ సీనియర్ నేత తమిళనాడు బీజేపీ కో -ఇంచార్జి డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి , జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, కిసాన్ సెల్ అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# పాలేరు ఎమ్మెల్యే మరో భారీ విరాళం

(మొదటిపేజీ తరువాయి..)

కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామ ప్రజల కోరిక మేరకు ఆంజనేయ స్వామి దేవాలయంకు 3 లక్షలు, సాయిబాబ మందిరానికి రూ. 3 లక్షలు, పిరమిడ్ ధ్యాన మందిరానికి 2 లక్షల రూపాయలను విరాళంగా అందించిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ని గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.

ఆ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆరోగ్య కేంద్రం, వెటర్నరీ హాస్పిటల్, సీసీ రోడ్లు, పీఏసీఎస్ వారు ఏర్పాటు చేసిన ఎరువుల మందుల దుకణాన్ని ప్రారంభించిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమమే తన ధ్యేయమని గ్రామస్తుల హర్షాతిరేకాల మధ్య సగర్వంగా ప్రకటించారు. దీంతో గ్రామస్తులు జై కందాళ, జై జై కందాళ అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.



# ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలి

- గృహలక్ష్మి దరఖాస్తులు సకాలంలో పరిశీలించండి
- కలెక్టర్ వి.పి. గౌతమ్

షేక్ ఖలీల్ పాషా, కెరటం న్యూస్



అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి తెలంగాణకు హరితహారం, గృహలక్ష్మి , ఇంటి పట్టాల పంపిణీ, జీఓ 59, నోటరి భూముల క్రమబద్ధీ కరణ, బీసి, మైనారిటీలకు లక్ష ఆర్థిక సహాయం, గొర్రెల పంపిణీ, కారు ణ్య నియామకాలు వంటి పలు అంశాల పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షిం చారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 26న కోటి మొక్కలు నాటేందుకు ప్రభుత్వం నిర్ణయిం చిందని, మన జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తింపు, గుంతల తవ్వకం చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో సంపద వనాల లక్ష్యాలు, తెలంగాణకు హరితహారం లక్ష్యాలను ఆగస్టు 26 నాటికి పూర్తి చేసేలా చర్యలు చేపట్ట నున్నట్లు తెలిపారు. ప్రతివారం జిల్లాలో గొర్రెల యూనిట్లు గ్రౌండింగ్ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, గొ ర్రెల కొనుగోలు, లబ్ధిదారులకు పంపిణీ, గొర్రెలకు బీమా సౌ కర్యం కల్పన, తదితర అంశాలు పకడ్బందీగా చేస్తామని కలెక్టర్ తెలిపారు. బీసి కులవృత్తుల ఆర్థిక సహాయం సంబంధించి వివరాలు ఆన్ లైన్‌లో నమోదులు చేస్తామన్నారు. మైనారిటీలకు ఆర్థిక సహాయం సంబంధించి జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం లబ్ధిదారుల ఎంపిక చేసి సహాయం అందిస్తామన్నారు. ఇప్పటి వరకు 32 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ చేసినట్లు, మిగిలిన వారి ప్రక్రియ సంబంధించి జిల్లా కమిటి స్క్రూటినీ పూర్తి చేసి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ పత్రాలు పంపిణీ త్వరగా పూర్తి చేయనున్నట్లు ఆయన అన్నారు. గృహలక్ష్మి పథకం క్రింద వచ్చిన దరఖాస్తుల క్షేత్రస్థాయి ధృవీకరణ నిర్దేశిత సమయంలో పూర్తి చేసి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులను ఎంపిక చేసి లబ్దిదారుల జాబితా తయారుచేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. 1108 సోషల్ వెల్ఫేర్ పరిధిలో ఇంటి పట్టాల పంపిణీ చేసినట్లు, మిగులు పట్టాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు 59 కింద పెండింగ్ రుసుము వసూలు ప్రణాళికాబద్ధంగా చేపట్టనున్నట్లు, రెండవ దశ జీఓ 59 కింద దరఖాస్తుల ధృవీకరణ పై శ్రద్ధ వహించి వారం రోజులలో ధృవీకరణ పూర్తి చేయనున్నట్లు అన్నారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పీ సిఈఓ అప్పారావు, జిల్లా పశు సంవర్ధక అధికారి వేణు మనోహర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.ఏ. మహమూది, జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి దరఖాస్తులు సకాలంలో పరిశీలించండి

గృహలక్షి పథకం క్రింద సమర్పించిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తహశీల్దార్లు, ఎంపిడివోలతో గృహలక్షి, బిసి బంధు, హరితహారం, బల్క్ భూ సమస్యలు, కళ్యాణలక్ష్మి, శాదిముబారక్, పోడు భూములు, ఎలక్టోరల్ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో గృహలక్షి పథకం క్రింద 82280 దరఖాస్తులు అందినట్లు, 50 శాతం వరకు దరఖాస్తుల పరిశీలన పూర్తయినట్లు తెలిపారు. క్షేత్ర పరిశీలన పారదర్శకంగా చేయాలన్నారు. ఆర్డీవో లు ఆమోదిత దరఖాస్తుల క్రాస్ చెక్ చేయాలన్నారు. బిసి బంధు క్రింద ఇప్పటికి 1500 మంది లబ్దిదారులకు రూ. లక్ష ఆర్థిక చేయూత అందించినట్లు ఆయన అన్నారు. ఆర్థిక చేయూత చెక్కులు అందించిన లబ్ధిదారులు, నెల రోజుల లోపు యూనిట్లు గ్రౌండింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిడివోలు తనిఖీలు చేసి, యూసీ లు సమర్పించాలన్నారు. తెలంగాణకు హరితహారం క్రింద ఈ సంవత్సరం లక్ష్యం కు ఇంకనూ 10 లక్షల మొక్కలు నాటాల్సివుందని, లక్ష్యాన్ని ఈ వారంలోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 38 బల్క్ భూ సమస్యలు గుర్తించినట్లు, ఇట్టి సమస్యలకు సంబంధించి, ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలన్నారు. ఇప్పటికే 2400 ఎకరాలకు సంబంధించి బల్క్ సమస్యలు పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. 18-19సంవత్సరాల వయస్సు గల వారిని ఓటర్లుగా నమోదుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల వారిగా ఇపి రేషియో, జెండర్ రేషియో లపై దృష్టి పెట్టాలన్నారు. బూత్ లెవల్ అధికారుల ఖాళీల్లో క్రొత్తవారి నియామకానికి ప్రతిపాదనలు సమర్పించాలని, క్రొత్త బూత్ లెవల్ అధికారులకు శిక్షణ ఇవ్వాలని అన్నారు. బూత్ లెవల్ అధికారులు బిఎల్ఓ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని, ఉపయోగించేలా చూడాలన్నారు. నేడు నిర్వహించే నూతన ఓటరు నమోదు అవగాహన ర్యాలీ 5కె రన్‌లో ప్రతి నియోజకవర్గ కేంద్రంలో 2 వేల 5 వందల మంది యువ ఓటర్లను భాగస్వామ్యం చేయాలని ఆయన తెలిపారు. 5కె రన్ ర్యాలీ ప్రారంభ ప్రదేశంలో వేదిక ఏర్పాటు చేసి నూతన ఓటరు నమోదుపై సందేశం, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు, మొబైల్ ఈవిఎంల ఏర్పాటు చేయాలన్నారు. గిరిజనులు, గిరిజనేతరుల పోడు భూముల పట్టాల జారీకి గ్రామ సభలు నిర్వహించి అట్టి భూమి ఎవరి ఆధీనంలో ఉన్నది పహాణినిలో వివరాలను రెవెన్యూ డివిజనల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ధరణిలో దరఖాస్తు చేయించాలని ఆయన అన్నారు. నియోజకవర్గాల వారిగా కళ్యాణలక్షీ, శాదిముబారక్ దరఖాస్తులను వెంటనే పరిశీలన చేసి శాసనసభ్యుల ఆమోదంతో ఆర్డీవో లకు పంపాలని, లబ్ధిదారుల జాబితాను వెంటనే తయారు చేయాలని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జెడ్పి సిఇఓ అప్పారావు, హౌజింగ్ డిఇ కృష్ణారెడ్డి, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రాంబాబు పాల్గొన్నారు.

# నిజ తొలి శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా 108 రకాల చీరలతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

## కుంకుమ పూజ, అన్నదానం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

గుట్లల బజార్ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిజ తొలి శ్రావణ శుక్రవారం సందర్భంగా పంచ అమృతంతో అభిషేకం తదుపరి 108 రకాల చీరలతో అమ్మవారిని అలంకరించారు. విశేష అలంకరణతో వచ్చిన భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. అనంతరం ప్రతి శుక్రవారం లాగే ఈ శుక్రవారం కూడా దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంకాలం మహిళలచే కుంకుమ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, దేవత అనీల్ కుమార్, కొత్తమాసు హేమ సుందర్ రావు , చెరుకూరి శ్రీను మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









# సెప్టెంబర్ 6, 7, 8 తేదీల్లో జిల్లా క్లాసులు

- జయప్రదం చేయండి: షేక్ బషీరుద్దీన్

తిరుమలాయపాలెం, కెరటం న్యూస్

భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా, రాష్ట్ర క్లాసులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ కార్యకర్తలకు మరియు యువతీ యువకులకు పిలుపునిచ్చారు. స్థానిక తిరుమలాయపాలెం మేడిపల్లి గ్రామంలో డివైఎఫ్ఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం డివైఎఫ్ఐ మండల నాయకులు మాచర్ల రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ డివైఎఫ్ఐ రాష్ట్ర విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఆగస్టు 24 25 26 తారీకుల్లో హనుమకొండ జిల్లాలో హనుమకొండలో జరగబోతున్నాయని ఈ క్లాసులకు జిల్లా నుంచి 100 మంది హాజరవుతున్నట్లు ఆయన సందర్భంగా తెలియజేశారు. జిల్లా క్లాసులు సెప్టెంబర్ నెలలో మొదటి వారంలో ఖమ్మంలో జరగబోతున్నాయని ఈ క్లాసులు జయప్రదం చేయాలని ఆయన సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దాసరి మహేందర్, జిల్లా నాయకులు దిండు మంగపతి, శ్యామ్, నాగాటి సురేష్, పుల్లూరు నాగేశ్వరరావు, రాము, సైదులు ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలి

- గిరిజన జాతీయ మహా సభలను జయప్రదం చేయండి
- తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్యా నాగేశ్వరరావు



ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

జిల్లాలో గిరిజనుల అభివృద్ధి కొరకు ఖమ్మంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి భూక్యా నాగేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్ లో శుక్రవారం గిరిజన సంఘం ఖమ్మం రూరల్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు బానోత్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ భద్రాచలంలో ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లా విభజన జరిగాక ఖమ్మం జిల్లాకు ఐటిడిఏ లేదని భద్రాచలంలో ఉన్న ఐటీడీఏ దూరంగా ఉండటం వలన ఖమ్మం జిల్లాలో ఉన్న గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. భద్రాచలం ఐటీడీఏను విభజించి ఖమ్మంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని కోరారు.సెప్టెంబర్ నెలలో 19,20,21న తమిళనాడు రాష్ట్రంలోని నమక్కల్ జిల్లాలో జరుగనున్న గిరిజన జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. గిరిజనులు అందరూ ఐక్యంగా పోరాడి హక్కులను సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు భూక్యా వీరు నాయక్ వీరా,దేవజీ,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

సూర్య తండ సర్పంచ్ ఆంగోత్ సక్రు మృతి పట్ల

# మంత్రి పువ్వాడ సంతాపం

- వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేసిన సుడా చైర్మన్ విజయ్ కుమార్, మంత్రి పీఏ రవి కిరణ్



**రఘునాథపాలెం, కెరటం న్యూస్:** రఘునాథపాలెం మండలంలోని సూర్య తండా గ్రామ సర్పంచ్ ఆంగోత్ సక్రు (61) అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారు.ఈ సందర్భంగా మృతిపట్ల మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం తెలిపారు.వారి మృతిదేహానికి బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ గారు,మంత్రి గారి పీ.ఏ చిరుమామిళ్ల రవి కిరణ్ గారు వారి స్వగ్రామానికి వెళ్లి వారి పార్థివ దేహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబానికి పువ్వాడ ఫౌండేషన్ ద్వారా 10వేల రూపాయల ఆర్థికసహయాన్ని అందజేశారు.వారి కుటుంబానికి అన్నివేళలా మంత్రి అజయ్ గారు అండగా ఉంటారు అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల అధ్యక్షులు అజ్మీర వీరు నాయక్,జడ్పిటిసి ప్రియాంక, ఎంపీపీ గౌరీ,ఆత్మ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ అఫ్జల్, మండల సర్పంచులు నున్న శ్రీనివాసరావు, మెంటం రామారావు, హరిప్రసాద్, రఘునాథపాలెం మండలం నాయకులు కుర్ర భాస్కర్ రావు,మందడపు నరసింహారావు, మందడపు సుధాకర్, గుత్తా రవి,భూక్యా బాషా,రాజా నాయక్, తార దేవి,మరియు రఘునాథపాలెం మండలం బి.ఆర్.ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోటోగ్రఫీలో అంతర్జాతీయ

# పురస్కారం అందుకున్న సంపత్




ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ చావా సంపత్ కుమార్‌కు అంతర్జాతీయ స్థాయిలో అమెరికాకు చెందిన సంస్థ ఫోటోగ్రఫీలో మాస్టర్స్‌ని విజయవాడలో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధానం చేసింది. 184వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో భాగంగా విజయవాడ బాలోత్సవ్ లో జరిగిన కార్యక్రమంలో సంపత్ కుమార్ కు అంతర్జాతీయ స్థాయి పురస్కారం బహూకరించారు. ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ కౌన్సిల్ మరియు ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. సంపత్ కుమార్ ఉత్తరప్రదేశ్ కుంభమేళాలో తీసిన నాగసాధువులు, అఘోరాలకు సంబంధించి తీసిన చిత్రాలకు అంతర్జాతీయ పురస్కారాన్ని ఐసీఎస్ సంస్థ ప్రకటించింది. భారతదేశం నుంచి ఫోటోగ్రఫీలో మాస్టర్స్ అందుకున్న అతి కొద్ది మందిలో ఖమ్మం జిల్లాకు చెందిన సంపత్ కుమార్ ఒకరు కావడం గర్వకారణం.

**జాతీయ అవార్డు సైతం..**

77వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సంపత్ తీసిన 'లవ్ నేషన్– లవ్ పీపుల్' చిత్రానికి జాతీయస్థాయి అవార్డు దక్కింది. ఈ సందర్భంగా సంపత్ కుమార్ కు జాతీయస్థాయి ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డు సైతం అందజేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో పాటు పలు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ ను పలువురు అభినందించారు. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో న్యూఢిల్లీ నేషనల్ మెడికల్ కమీషన్ డైరెక్టర్ డాక్టర్ జిబి రావు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ కె హేమ చంద్రారెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యులు గోకరాజు గంగరాజు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్, గోళ్ళ నారాయణరావు, వెంకటరమణ నరేంద్ర శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## నిరుపేదలకు అభయ హస్తం ఇచ్చేది కాంగ్రెస్ హస్తమే

ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు మోహన్



**తిరుమలాయపాలెం, కెరటం న్యూస్:** దేశంలో నిరుపేదలకు అభయ హస్తం ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి పేదవాడికి సమానంగా ప్రభుత్వ ఫలాలు అందించిన ఘనత కాంగ్రెస్ కే దక్కిందని ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు మోహన్ అన్నారు. టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ హస్తం పేదల నేస్తం అనే గోడపత్రికలను మండల పరిధిలోని హైదర్ సాయిపేట పడమటితండా ఇస్లావత్ తండా అజ్మీరతండా బొరసగడ్డ తిప్పారెడ్డిగూడెం కేశవాపురం పిండిప్రోలు దమ్మాయిగూడెం తిమ్మక్కపేట పైనంపల్లి భీరోలు బచ్చోడు కాకరవాయి సోలిపురం గ్రామాల్లో ప్రచారం చేస్తూ పాలేరు నియోజకవర్గంలో ప్రజల ను ఆకట్టుకుంటున్నారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇంకో మూడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందించేందుకు కాంగ్రెస్ మేనిఫెస్టోను పోస్టల్ రూపంలో రూపొందించి ప్రజలకు వివరించేందుకు రాయల నాగేశ్వరావు ఆధ్వర్యంలో చేపట్టామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అజ్మీరతండా సర్పంచ్ రవి వివిధ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఖాదర్ సుధాకర్ సుందర్ ప్రసాద్ వెంకన్న మల్సూర్ రాంబాబు నాగేంద్రబాబు మండల మైనారిటీ నాయకులు నాగుల్ మీరా సోషల్ మీడియా మండల చైర్మన్ చందు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలి

టీఎస్‌యుటియఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీ షేక్ రంజాన్

**కొణిజర్ల, కెరటం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కొణిజర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ,కొణిజర్ల మండలంలోని వివిధ పాఠశాలలలో ఉపాధ్యాయుల సమస్యలు ,మెంబర్షిప్ క్యాంపియన్ మూడు రోజులు నిర్వహించినైనది .ఈ క్యాంపియన్ లో ఖమ్మం జిల్లా కార్యదర్శి రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీ షేక్ రంజాన్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించలేదని ,5 సంవత్సరాల నుండి బదిలీలు నిర్వహించలేదని, ఇవి తక్షణమే జరిపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, పెండింగ్లో ఉన్న మూడు డీఏలను వెంటనే ఇవ్వాలని, పెండింగ్ బిల్లులను విడుదల విడతల వారీగా కాకుండా వెంటనే చెల్లించాలని ,నెల మొదటి తేదీనే నెలవారి జీతాలు చెల్లించాలని, సిపిఎస్ విధానం రద్దుచేసి ఓపియస్ విధానం అమలు చేయాలని, నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణలో రెండవ పిఆర్సి కమిటీని వెంటనే నియమించి, పీఆర్సీని ప్రకటించాలని, లేదా మధ్యంతర భృతిని ప్రకటించి జూలై ఒకటి 2023 నుండి అమలు చేయాలని, పాఠశాలలో పారిశుద్ధి కార్మికులను నియమించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ,కేజీబీవీ ఉపాధ్యాయులను, గురుకులాలు వివిధ మేనేజ్మెంట్లో పనిచేసే ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని, గురుకులాల ఉపాధ్యాయులు వివిధ మేనేజ్మెంట్లలో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని అలాగే అన్ని పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు వెంటనే హెల్త్ కార్డు ఇవ్వాలని తెలియజేసినారు అలాగే ఈ కార్యక్రమంలో మండల టీఎస్ యుటిఎఫ్ కొణిజర్ల మండల అధ్యక్షులు షేక్ లాల్ సయ్యద్ ఉపాధ్యక్షులు జి జమలయ్య కోశాధికారి ఎం ప్రసాదరావు కార్యదర్శులు డి శ్రీనివాస్ వై కోటేశ్వరరావు బి రామకృష్ణ ఎస్వీ నాగమణి సిహెచ్ వీర స్వామి దామోదర్ ,పౌరస్పందన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వై రవికుమార్ , టి ఎస్ యు టి యఫ్ నాయకులు జితేష్ ,చావా వసంత శశికుమార్, పుల్లారావు, నాగేశ్వరరావు, లక్ష్మణ్, జి రాములు ,జె రవి ,మురళీధర్ రావు, పి నాగేశ్వరరావు, డి వెంకటేశ్వరరావు, బి సైదులు తదితరులు కార్యకర్తలు పాల్గొని క్యాంపెన్ని విజయవంతం చేసినారని తెలియజేసినారు.

## నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో సద్భావనా దివాస్

**షేక్ ఖలీల్ పాషా, కెరటం న్యూస్:** నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో డివైఓ అన్వేష్ చింతల గారి ఆదేశాల మేరకు, అకౌంటెంట్ భానుచందర్ ప్రోత్సాహంతో, పువ్వాడ నగర్ జాగృతి యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షారుక్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని అయినటువంటి రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సద్భావనా ??దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాలసివేసి వారి గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించి ఆయన లాగా అందరూ భారతరత్న లాగా ఎదగాలని విద్యార్థులకు తెలియజేసి సద్భావనా ??దివాస్ ప్రతిజ్ఞ చేసి ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుష్మ స్వరాజ్ అనే విద్యార్థిని పాడిన దేశభక్తి గేయాన్ని మెచ్చుకొని నెహ్రూ యువ కేంద్ర అకౌంట్స్ మరియు ప్రోగ్రామ్ అధికారి శ్రీ కమ్మర్తపు భానుచందర్ మెచ్చుకొని నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల బృందం ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ శ్రీ రామ కుమారస్వామి మరియు శ్రీమతి మర్జియానా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కళాశాల యజమానియానికి పువ్వాడ నగర్ జాగృతి యూత్ అసోసియేషన్ వారు కృతజ్ఞతలు తెలిపారు.









# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు మొగలాయి దౌర్జన్యాలను ఎదురించి, తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జయంతి సందర్భంగా ఖమ్మం జిల్లా బి.సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్ దగ్గర పాపన్న గౌడ్ గారి విగ్రహనికి పూల మాలులు వేసి నివాళ్ళు అర్పించుటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి సంక్షేమ శాఖ అధికారి జ్యోతి, నగర మేయర్ నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మార్కెట్ కమిటి చైర్ పర్సన్ దోరెపల్లి శ్వేత, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులుయాదవ సంఘం నాయుకులు పగడాల నాగరాజు, గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలిస్ వెంకన్న , ఎంబీసీ, బీఆర్ఎస్ పార్టి ప్రచార కార్యదర్శి షేక్ షకీనా, బి.సి సెల్ నగర అధ్యక్షులు మేకల సుగుణ రావు, బి.సి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు పిండి ప్రజలు రాంమూర్తి,గౌడ సంఘం నాయుకులు కత్తి నెహ్రూ గౌడ్, రమణ టెంట్ హౌస్ శ్రీనివాస్ గౌడ్ ,మరియు బి.సి కుల సంఘాల నాయకులు ,బి.సి సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

### అన్ని వర్గాల ఆశాజ్యోతి సర్వాయి పాపన్న

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్:** జమీందారుల అరాచకాలపై అన్ని సామాజిక వర్గాలను వారిని కలుపుకొని గోల్కొండ కోటను ఆక్రమించిన దిశాలి సర్వాయి పాపన్న అని గౌడ సంఘం సొసైటీ ప్రెసిడెంట్ బొల్లగాని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం పంచాయతీలోని సర్వాయి పాపన్న విగ్రహం వద్ద 373 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ అణచివేతల నుంచి విముక్తి పొందాలంటే దళిత బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చు అని నిరూపించిన మహనీయుడని కొనియాడారు. 33 కోటలను జయించిన మహావీరుడు అయినప్పటికీ ఏనాడు రాజభోగాలను అనుభవించలేదన్నారు. అంతర్జాతీయంగా ఎంతో ఖ్యాతిని గడించి భారతదేశ పేరును నలు దిశల వ్యాప్తిచేసిన సర్వాయి పాపన్న ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు దొంతగాని రాజా గౌడ్ ,నాతి ఉపేందర్, కాసాని రమేష్, మండవ చందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



### తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ సంక్షేమ హాస్టల్ ఎన్.ఎస్.పి క్యాంప్‌లో ఆనంద నిలయంలో శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి ఉత్సవాలను టి.ఎస్.ఎస్.ఏ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జయంతి వేడుకలు హాజరైన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల్ల సత్యనారాయణ, ఆనంద నిలయం హాస్టల్ వార్డెన్ రుక్మారావు ముందుగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగానివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల్ల సత్యనారాయణ మాట్లాడుతూ... పూర్వపు వరంగల్, ప్రస్తుత జనగామ జిల్లా గల రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామంలో పాపన్న జన్మించారని, తండ్రి పేరు నాసగోని ధర్మన్నగౌడ్ అని పేర్కొన్నారు. చుట్టు పక్కల గ్రామస్తులు గౌరవంతో ధర్మన్నదొర అని పిలిచేవారని తెలిపారు. తండ్రి చిన్నతనంలోనే చనిపోయిన గాని, ఇతని తల్లి సర్వమ్మ అలన, పాలన చూసుకుందని తెలిపారు. తల్లి కోరిక మేరకు గౌడ వృత్తిని స్వీకరింరించిన పాపన్న గౌడ్ మొట్టమొదటి బహుజన వీరుడు, బహుజన చక్రవర్తి, బహుజన నాయకుడు, మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలిపారు. సుమారు 370 సంవత్సరాల క్రితమే సమానత్వం గురించి పోరాడిన వ్యక్తిని, స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఆనంద నిలయం హాస్టల్ వార్డెన్ రుక్మారావు మాట్లాడుతూ... సర్దార్ సర్వాయి పాపన్నని ఆదర్శంగా తీసుకొని అందరు విద్యార్థులు క్రమశిక్షణగా ఉండాలని, ప్రతి ఒక్కవిద్యార్థి ఒక లక్ష్యంతో ముందుకు సాగాలని, భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలిచేలా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పెరుమాళ్ళపల్లి నాగార్జున, ముదిగొండ డివిజన్ కార్యదర్శి తోట మల్ల ఉదయ్, కల్లూరు డివిజన్ కార్యదర్శి సుధీర్, సంక్షేమ హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ బాలుర హాస్టల్ (బి)లో..

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** తెలంగాణ తొలి రాజు, బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి సందర్భంగా,... ఈరోజు ప్రభుత్వ %ాజ% బాలుర వసతిగృహం (బి) ఖమ్మం నందు, వారి చిత్రపటానికి పూలమాలవేసి,. వారి జయంతి నీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వసతిగృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ,... పూర్వపు వరంగల్ జిల్లాలోని జనగామ ప్రాంతానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజన కులానికి చెందిన వ్యక్తి అయినా కూడా తన పోరాటపటిమ ద్వారా, తెలివితేటల ద్వారా, యుద్ధ వ్యూహాల ద్వారా, తెలంగాణ ప్రాంతంలో తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించి పరిపాలించారని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జీవిత చరిత్రను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించడం జరిగింది. సర్దార్ సర్వాయి పాపన్న గారి ధైర్యం, పోరాట స్ఫూర్తిగా తీసుకొని,.. ప్రతి విద్యార్థి కూడా తన జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించాలి అని ఈ సందర్భంగా చెప్పటం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో నాలుగో తరగతి సిబ్బంది మాన్సింగ్, వెంకన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ కుటుంబాన్ని ఆదుకోవాలి: మహమ్మద్ జావేద్

**రఘునాథపాలెం, కెరటం న్యూస్:** రోడ్డు ప్రమాదం లో మరణించిన ఆశ వర్కర్ మాలోత్ విజయ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోని అండగా ఉండాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం మంగ్యా తండా నుంచి కేవి బంజారా గ్రామానికి విధులకు వెళ్తున్న క్రమంలో ఏనుకూరు నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో ఆశా వర్కర్ విజయ అక్కడికి అక్కడే మరణించారు.భర్త రవి కి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో ఆశా కార్యకర్తలు ఆందోళనకు దిగి ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ... ప్రభుత్వం స్పందించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఆశా వర్కర్ లకు పక్క రాష్ట్రంలో ఇస్తున్నట్లుగా పది వేల రూపాయలు జీతం ఇవ్వాలని పని భారం తగ్గించి 8గంటలే పనిలో ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విజయ భర్త వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వం బరించి ప్రేవైట్ ఆస్పత్రిలో మెరుగైన చికిత్స అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాఅధ్యక్షులు కొంటేముక్కుల నాగేశ్వరరావు, మారం కరుణాకర్ రెడ్డి గారు, రబ్బానీ, వసీం, సయ్యద్ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.



# విజయలో క్లౌడ్ కంప్యూటింగ్ టాస్క్ శిక్షణా తరగతులు

**కొణిజర్ల, కెరటం న్యూస్:** స్థానిక విజయ ఇంజనీరింగ్ కళాశాల నందు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్(టీఏఎస్ కే) మరియు కంప్యూటర్ సైన్స్ విభాగము సంయుక్తంగా క్లౌడ్ కంప్యూటింగ్ అనే అంశం మీద మూడు రోజుల పాటు జరిగే శిక్షణా కార్యక్రమాన్ని టాస్క్ రిసోర్స్ పర్సన్. హేమంత్ కృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ఆరంభించారు. క్లౌడ్ కంప్యూటింగ్ అండ్ అమెజాన్ వెబ్ సర్వీసెస్ అంశము పై టాస్క్ ఆధ్వర్యములో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు బిటెక్ సిఎస్సి, డేటా సైన్స్, ఏఐఎంఎల్ విద్యార్థులకు శిక్షణ మరియు ప్రాక్టికల్ ట్రైనింగ్ కూడా నిర్వహించి విద్యార్థులకు అమెజాన్ క్లౌడ్ అక్కౌంట్స్ ఇవ్వ నున్నట్లు టాస్క్ రిసోర్స్ పర్సన్ హేమంత్ తెలిపారు. కంప్యూటర్ రంగములోని విప్లవాత్మక మార్పులకు క్లౌడ్ టెక్నాలజీ దోహద పడిందని, విద్యార్థులు క్లౌడ్ టెక్నాలజీ లో తమ నైపుణ్యాలను వృద్ధి చేసుకుంటే మంచి ఉద్యోగావకాశాలు వున్నాయని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ బాబు పేర్కొన్నారు. క్లౌడ్ కంప్యూటింగ్ అనేది ప్రస్తుత మార్కెట్లో ట్రెండింగ్లో ఉన్న టెక్నాలజీ అని కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు తమ ఎకడమిక్స్ లో ఒక సబ్జెక్టుగా చదువుతారని ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఈ టెక్నాలజీ కి మంచి మార్కెట్ వుంది విద్యార్థులు ఈ శిక్షణ తరగతుల సద్వినియోగం చేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన ఎకడమిక్ డీన్ డాక్టర్ చిన్నయ్య విద్యార్థులకు పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమములో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రావు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీమతి సంధ్యారాణి ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆయేషా పాల్గొన్నారు.

